## నిబంధనల ప్రకారం తీసుకోవాలి

- కలెక్టర్ శ్రీహర్ష



రిటర్నింగ్ అధికారికి సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 9: ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్లు స్వీకరించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించి ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు సమర్పించిన సెట్ ఫార్మ్ ఎ, బీ, ఫార్మ్ 26లను పరిశీలించాలన్నారు. అభ్యర్థులు ఎవరైనా ఫారం 26 ఇవ్వకపోతే తప్పనిసరిగ్గా అందజేయాలని వారికి సూచించాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### వాహన వివరాలు నమోదు చేసుకోవాలి

తనిఖీ చేసిన ప్రతి వాహన వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని జాజాపూర్ గ్రామ సమీపంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహిస్తున్న తనిఖీలను ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు తనిఖీ నిర్వహించిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ టీంలు నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. సీవిజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, 1950కు వచ్చిన ఫిర్యాదుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి వాహణాన్ని క్షుణంగా పరిశీలించాలని, పరిశీలిస్తున్న సమయంలో రికార్డింగ్ చేయాలన్నారు.

## మూడు నామినేషన్లు దాఖలు

నారాయణపేట, నవంబర్ 9: నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించి గురువారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రాంచందర్‌రావు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ తరపున అభ్యర్థి రాజేందర్‌రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ తరపున ఈశ్వర్, స్వతంత్ర్య అభ్యర్థిగా సత్యనారాయణ బండ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.


# కలిసికట్టుగా పనిచేయాలి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, ముదిరాజ్ సంఘం నాయకులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 9: రానున్న ఎన్నికల్లో పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ధన్వాడ మండల కేంద్రానికి చెందిన 60 మంది ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేశ్ రెడ్డి ఆధ్వర్యంలో నరేశ్ యాదవ్, కృష్ణయాదవ్, కేశవులు, చెన్నారెడ్డి, దస్తప్ప, భీమయ్య తదితరులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద్ ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్ చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.



బండగొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

### ఏడాదిలోగా సాగునీరు అందిస్తాం

నారాయణపేటరూరల్, నవంబర్ 9: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఏడాది, ఏడాదిన్నరలో నియోజకవర్గ రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పేట మండలం బండగొండ, అభంగాపూర్, గనిమోనిబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరోసారి ఏర్పాటయ్యాక పించన్‌ను ఏడాదికి కొంత చొప్పున పెంచి రూ.5016 పెంచడం జరుగుతుందన్నారు. అలాగే తెల్ల రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలలో ఒక మహిళకు నెలకు రూ.3 వేలు అందజేసేందుకు మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. అక్కడ అమలను చేయని ఆరు గ్యారెంటీలను ఇక్కడ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలంటుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, జెడ్పీకోఆప్షన్ తాజుద్దీన్, సర్పంచ్ భీమమ్మ, ఎంపీటీసీ రేణుక, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేపూరిరాములు, నాయకులు రవి, కిష్టప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం అందించాలి

- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్, నవంబర్ 9: కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కౌన్సిలర్ నారాయణమ్మ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రాములు, సుభాశ్ అన్నారు. గురువారం పట్టణంలోని 2, 8, 12, 13, 18 వార్డుల్లో వారు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పట్టణంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

### పేట మండలంలో..

నారాయణపేట రూరల్, నవంబర్ 9: పేట మండలంలోని ఊటకుంటతండా, కొల్లంపల్లి, కోటకొండ, సింగారం, బండగొండ, భైరంకొండ, చిన్నజట్రం, జిలాల్‌పూర్, అంత్వార్, అభంగపూర్, అప్పిరెడ్డిపల్లి, జాజాపూర్ తదితర గ్రామాల్లో గురువారం బిఆర్‌ఎస్ నాయకుల ఇంటిటి ప్రచారం ముమ్మరంగ కొనసాగింది. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అశ్యక్ష, కార్యదర్శులు వేపూరి రాములు, రవీందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి, అలీశేర్ ఆయా గ్రామాల సర్పంచులు సీతమ్మ, వెంకట్‌నాయక్, సాయిరెడ్డి, బాలప్ప, నాయకులు వెంకటప్ప,కనకప్ప,విశ్వనాథ్,కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

### మరికల్ మండలంలో..

మరికల్, నవంబర్ 9: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తు నారాయణ పేట ఎమ్మెల్యేగా ముచ్చటగా ముడోసారి ఎస్.ఆర్ రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపిద్దామని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్.ఆర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్యాక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పె గోవర్ధన్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, మండల కోఆప్షన్ సభ్యు లు మతీన్, నాయకులు రాజేశ్, కొండారెడ్డి, జగదీశ్, బసంత్, రామస్వామి,గూప నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 9: మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ వార్డు సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులుతమ్మలి కృష్ణయ్య, పుష్పమ్మ, షఫీ, షాకీర్, వడ్ల వెంకటేశ్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో..

దామరగిద్ద, నవంబర్ 9: మండంలోని గడిమున్‌కన్‌పల్లి, ఉల్లిగుండం, బాపన్‌పల్లి, కందెన్‌పల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కందెన్‌పల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ భీంశప్ప అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్, తిప్పణ్ణ, ఎంపీటీసీ కిషన్‌రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 9:మండలంలో చేసిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని గార్లపాడ్ సర్పంచ్ అంజనేయులు కోరారు. గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గార్లపాడ్ నూతన మండలం చేసేందుకు సీఎం కేసీఆర్‌తో ప్రకటన చేయించారని త్వరలో నూతన మండలం కల సహకారం కానుందని తెలిపారు.అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణరెడ్డి నాయకులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నారాయణమ్మ



మరికల్‌లో..



కోయిలకొండలో...

## కొడంగల్‌కు తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

కోస్గి, నవంబర్ 9 : కొడంగల్ నియోజకర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి గురువారం నమినేషన్ దాఖాలు చేశారు. నరేందర్ రెడ్డి నమినేషన్‌కు ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు విచ్చేస్తున్న సందర్భంగా కోస్గి మున్సిపల్, కోస్గి మండలం, గుండుమాల్ మండలం నుంచి పెద్ద ఎత్తున్న బీఆర్‌ఎస్ నాయకులు కొడంగల్‌కు తరలి వెళ్లారు. ప్రతి వార్డు, గ్రామం నుంచి యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరి వేళ్లారు. కోస్గి శివాజీ చౌరస్తాలో టాపాసులు పేల్చి ర్యాలీగా బయలు దేరివెళ్ళారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మ్యకల రాజేశ్, ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ, మ్యకల శిరీష, హరికుమార్, మాస్టర్ శ్రీను, బాలేష్, జనార్ధన్ రెడ్డి, వర ప్రసాద్, బందెప్ప, మధుకార్ రావు, ప్రకాష్ రెడ్డి, ఓం ప్రకాశ్, వేణుగోపాల్, వెంకట్ నర్సింహులు, డీకే రాములు తదితరలు పాల్గొన్నారు.

## పీయూ వాలీబాల్ జట్టుకు ఎంపిక

మరికల్, నవంబర్ 9 : పాలమురు యూనివర్సిటీ వాలీబాల్ జట్టుకు మరికల్ సరస్వతి డీగ్రీ కళాశాల విద్యార్థి అశోక్ ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ డి.రాములు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌ను కళాశాల అధ్యాపక బృందం గురువారం అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్, లక్ష్మీకాంత్, గౌరిశంకర్, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాస్థాయి పోటీలకు..

ధన్వాడ, నవంబర్ 9 : ఈ నెల 10 నుంచి 12 వరకు మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే 67వ అంతర్‌జిల్లా పాఠశాలల అండర్ 19 హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి అజయ్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజరాం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థి అజయ్‌ని ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, నాగమణి, కోచ్ రామ్మోహన్‌గౌడ్, పీఈటీ సుగుణాకార్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.